19వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 19 అక్టోబరు 2025
పేజీలు 8

# పాలక బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలి



## తీరంలో ఆహ్లాదాన్ని కలిగించేలా అభివృద్ధి చేయాలి
## బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
## కలెక్టర్‌తో కలిసి సందర్శించిన మంత్రి డాక్టర్ స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పర్యాటకులను మరింత ఆకర్షించేలా, పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేలా పాకల బీచ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి పాకల బీచ్‌ను సందర్శించి, సంబంధిత అధికారులతో కలసి బీచ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పాకల బీచ్‌ను అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి, జిల్లా కలెక్టర్‌తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేలా పాకల బీచ్‌ను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేలా పాకల బీచ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలు సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. బీచ్ వద్ద మంచి మొక్కలు నాటాలని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేలా నిర్మాణాలు జరగాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేకంగా గదులను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులను సమన్వయం

మిగతా 8లో



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్రలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామ పంచాయతీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు

మిగతా 6లో

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకర జీవితం

## 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి
## కూటమి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు
## సైకిల్ ర్యాలీ ప్రారంభోత్సవంలో మంత్రి డాక్టర్ స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : పట్టణాలు, పల్లె సీమలు స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపు నిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సింగరాయకొండలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి

మిగతా 8లో








# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌తో ఆదా

## సోలార్ ప్యానెల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యుత్తు శాఖ డిప్యూటీ డిఇ కాశీవిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు కాపు కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్ ఎగ్జిబిషన్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక శక్తి పథకాలపై జీఎస్టీ 12% నుండి 5%కు తగ్గింపుతో వచ్చిన లాభాలు వివరించారు. ముఖ్యంగా, సౌరశక్తి ఆధారిత పరికరాలు, గృహ సౌర విద్యుత్ వ్యవస్థల ధరల్లో కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ తగ్గింపుతో ఎంత మేరకు ఖర్చు తగ్గిందో, దాని ద్వారా వినియో గదారులు పొందగలిగే ఆర్థిక ప్రయోజనాలు గురించి సమగ్రంగా వివరించారు. అలాగే, ప్రజలను పునరుత్పాదక శక్తి వినియోగం వైపు ప్రోత్సహిస్తూ, సౌరశక్తి ద్వారా విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం శుభ్రమైన శక్తి వినియోగం అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు ఎన్ఆర్ఈడిసిఏపి సిబ్బంది విజయవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు.

# బిపిఎస్‌కు లైన్ క్లియర్



## త్వరలో రానున్న మార్గదర్శకాలు
## అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం
## స్కీం అమలు అయితే ఓంసికి ఆర్థిక కష్టాల నుంచి ఉపశమనం
## ఈపాటికే అమలులోఉన్న ఎల్ఆర్ఎస్

8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కాలుష్యా నియంత్రణకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి: ఎంపిపి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: వాయు కాలుష్య నియంత్రణ కొరకు మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు చెప్పారు. రోజువారీ కార్యక్రమాలలో ఈ దిశగా దృష్టి సారించాలని ఆయన పిలుపునిచారు. మండల కేంద్రమైన తాళ్లూరులో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు నాయకులు పెద్ద సంఖ్యలో పాలొన్నారు. ఈ సందర్భంగా. ఎంపీపీ మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని నివారించేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అనుసరించాలని సూచించారు. సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య మాట్లాడుతూ కార్యాలయాలకు, ఇతర అవసరాల



కోసం బయటకు వెళ్లేవారు దగ్గరలో అయితే నడుచుకుంటూ లేదా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ దూరమైతే వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు మేదగం వెంకటేశ్వర రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, పోశం శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ పి.అజిత, ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీఓ నాగ మల్లేశ్వరి, ఏపిఓ, ఏపిఎం, నీటి సంఘము వైస్ చైర్మన్ తూము శివనాగిరెడ్డి, యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట రెడ్డి, టిడిపి నాయకులు రాచకొండ వెంకట్రావు, నవులూరు సాగర్, అధికారులు పాల్గొన్నారు.



## ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

నగరం, మేజర్‌న్యూస్: రోడ్లపై నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధిచెంది రోగాలకు నిలయంగా మారాయని, వీటి నివారణకు ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేసికోవాలని మండలాధ్యక్షుడు చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ హాలులో సాదా సీదాగా నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశానికి మండలాధ్యక్షుడు ఆయన అధ్యక్షత వహించారు. ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్షలాది రూపాయిలు వెచ్చించి గృహాలు నిర్మాణం చేసి, రోడ్లపై మురుగునీరు పారేందుకు తోడ్పడుతున్నారని, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసికోవాలన్నారు. పెరట్లో మొక్కల పెంపకానికి కంపోస్టు పిట్‌లు ఏర్పాటు చేసికొని ఆరోగ్యకరమైన కూరగాయలు పండించవచ్చని అన్నారు. ఆసక్తి గలవారు ఆయా గ్రామాల్లోని ఎంజీఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డు అసిస్టెంట్లకు తమ పేర్లు అందజేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు సత్యనా రాయణ, ఎంఇఓ వీరాంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఇతర శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎస్టీ కాలనీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం ఎస్టీ కాలనీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం రోడ్లు, మురుగు కాల్వలు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లారు. స్థానిక ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పారిశుద్ధ్యం పాటించాలని, అప్పుడే అంటు రోగాలు దరిచేరవన్నారు. తొలుత ప్లాస్టిక్ కాలుష్యం అంతం అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడి ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనసేన కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: బల్లికురవ మండలం వైదన గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త ముత్యాల వీరాంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వీరాంజనేయులు కుటుంబానికి పార్టీ తరఫున రూ.5 లక్షల బీమా సొమ్ము చెక్కును శనివారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జనసేన ప్రోగ్రామ్ కమిటీ కోఆర్డినేటర్ కళ్యాణం శివ శ్రీనివాసరావు పాల్గొన్నారు. పార్టీ కోసం చివర వరకు కష్టపడిన వీరాంజనేయులు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## సింగరకొండపాలెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి మండలం సింగరకొం డపాలెంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరూధిని పాల్గొన్నారు. పాఠశాల వద్ద నుండి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

## సముద్ర తీరానికి వచ్చే యాత్రికులకు బందోబస్తు






నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం హార్బర్ సముద్రతీరానికి వచ్చే యాత్రికుల రక్షణ కొరకు సముద్రతీరంలో ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు తెలియజేశారు. జిల్లాఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం నిజాంపట్నం సముద్ర తీరాన్ని తన సిబ్బందితో సందర్శించి డ్రోన్ కెమెరా నిఘాలతో పర్యవేక్షించారు. సముద్రతీరానికి వచ్చే సందర్శికులు ఎవరు కూడా ఈనెల 19 తేదీ ఆదివారం నుండి సముద్రంలో నూతనంగా నిర్మించిన జెట్టి మీదకు రాకూడదని పూర్తిగా నిషేధించబడినది అన్నారు. అలాగే బీచ్ లో అసాంఘిక కార్యకలాపాలైన మద్యం సేవించడం గాని సేవించి బీచ్ కి రావడంగాని పూర్తిగా నిషేధించినట్లు ఆయన చెప్పారు.

## వాలీబాల్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాజిలిలో జరిగిన బాపట్ల జిల్లా స్థాయి అండర్ 14,అండర్ 17 వాలీబాల్ పోటీ జరిగాయి. పోటీలలో అండర్ 14లో భట్టిప్రోలు మం డల బాలికల టీమ్ రన్నర్స్ గా విజయం సాధించి



నదని పాఠశాల ప్రధానోపా ధ్యా యులు చందులూరి రామకోటేశ్వరరావు అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీమ్ లో షేక్ జుబేదా,షేక్ కలీమా,షేక్ యాసినా, కారంపూడి మమత, కసపరాజు సోనాక్షి, సయ్యద్ మునీరా, పాల్గొ న్నారని తెలిపారు. అండర్-14 ఉమ్మడి గుం టూరు జిల్లా టీమ్ కు నక్కా మౌనిక, అండర్-17 జట్టకు పఠాన్ రవామత ఎంపిక అయ్యారన్నారు.బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తమ్ క్రీడా విజేతలను మెడల్స్ అందించి సత్కరించి అభినందించారనీ ఆయన తెలిపారు. పోటీలకు శిక్షణ ఇచ్చిన భట్టిప్రోలు టి.యం. రావ్ హైస్కూల్ క్రీడా ఉపాధ్యాయులు చేబ్రోలు శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థులను, ఉపాధ్యా యులను షేక్ కరీముల్లా,జిల్లా సెక్రటరీ కె బుజ్జి,ఎస్ జి ఎఫ్ మరియు పాఠశాల కరస్పాం డెంట్ పులికొండ మల్లికార్జునరావు,ఎస్ ఎం సి చైర్మన్ సుగుణకుమారి,పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామకోటేశ్వరరావు,అనూల్ హక్,కే కోటేశ్వరమ్మ,ఉమా మహేశ్వరరావు, మురళీధరరావు సుబ్బారావు, శ్రీనివాసరావు. లక్ష్మీపార్వతి, సత్యారత్న తదితరులు అభినందించారు.

## ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రత సోపానం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రత సోపానమని చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల అన్నారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పెనుగుదురుపాడు అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రత కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యత అన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇల్లు ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని సూచనలు చేశారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు.చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. ముందుగా గ్రామంలో



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్ర పరిధిలో సూపర్వైజర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిని, సునీత, అరుణ, ఏఎన్ఎం బ్యులా,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి: ఎంపిపి

కొల్లూరు, మేజర్‌న్యూస్: వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని వైస్ ఎంపీపీ మురాల రాంబాబు కొల్లూరు మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో నరసింహారావులు అన్నారు. శనివారం కొల్లూరు పంచాయతీలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మురాల రాంబాబు మాట్లాడుతూ పారిశుధ్యం సమాజానికి ప్రగతికి చిహ్నం, పరిసరాలు పచ్చగా మన జీవితాలు చక్కగా, శుభ్రత ఎక్కడుంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది, ఇంటి పరిశుభ్రత ఒంటి సుభ్రత స్వచ్ఛభారత్ కు ఆభరణాలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి శంకరరావు, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో సాసా

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పచ్చదనం పారిశుధ్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి తెలిపారు. సాసా కార్యక్రమంలో భాగంగా శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా పూర్ణ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల రెండవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా యార్డ్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆంజనేయ సింగ్, పాలకవర్గ సభ్యుడు యర్రంశెట్టి సత్యనారాయణ తదితర సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: చల్లా



పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ వాలంటరీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మండలంలోని డివిపల్లి గ్రామానికి చెందిన చల్లా నారాయణ నియమితులయ్యారు. వైఎస్ ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన నియామకంలో నారాయణకు చోటు దక్కింది. నూతన ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నారాయణ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గంగాసాని హుస్సేన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకోవడం నా కర్తవ్యంగా భావిస్తానన్నారు. నాయకుల ఆదేశాల మేరకు కార్యకర్తకు అండగా ఉంటానన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు, బైక్ ర్యాలీ





చీమకుర్తి, మేజర్‌న్యూస్:కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందించే అభివృద్ధి ఫలాల్లో ఒకటైన “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్‌లో భాగంగా విద్యుత్ శాఖ, చీమ కుర్తి సబ్ డివిజన్ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహనరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అలాగే అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీ చీమకుర్తి కరెంట్ ఆఫీసు నుండి మొదలై ఎమ్మార్వో ఆఫీస్, పిడతలపూడి రోడ్, పాత బస్ స్టాండ్ సెంటర్ నుండి పోలీసు స్టేషన్, ఎంపీడీవో ఆఫీస్ మీదుగా తిరిగి కరెంట్ ఆఫీసుకు చేరింది.

పీఎం సూర్య ఘర్ లో భాగంగా గృహాలపై సోలార్ ప్యానల్ అమర్చుకొనే వారికి జీఎస్టీని 12% నుండి 5% కి తగ్గించడమైనది. పీఎం కుసుమ్ లో భాగంగా పొలాల వద్ద పంపు సెట్లకు సోలార్ ప్యానల్ అమర్చుకోనే వారికి కూడా జీఎస్టీని 12% నుండి 5% తగ్గించదమైనది. తద్వారా క్లీన్ ఇండియా ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్ వికసిత భారత్ మరియు మేక్ ఇన్ ఇండియా లో భాగస్వాములమయ్యే అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది. ఈ ర్యాలీలో విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, టి.చంద్రశేఖరరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, వి.శ్రీనివాసరావు అసిస్టెంట్ ఇంజనీర్, మర్రిచెట్లపాలెం, ప్రసన్న కుమార్ రెడ్డి, జీఎస్టీ ఆఫీసర్, ఒంగోలు, ఏ.కిరణ్ ప్రభాకర్, కె.రామచంద్రరావు, రోడ్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్, డి.రమ్య నిడ్కాప్ అధికారి అలాగే సబ్ డివిజన్ పరిదిలోని జూనియర్ ఇంజనర్స్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీలు నిర్మించాలని వినతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వలన మురుగునీరు రోడ్లపైకి వచ్చి వాటి మీద దోమలు చేరి కాలనీ వాసులకు, మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకు కుట్టడం వలన డెంగ్యూ, టైఫాయిడ్ మలేరియా తగు రోగాలతో అంబేద్కర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు తాత్కాలిక చర్యలు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపెడటం లేదని కాలనీవాసులు వాపోయారు మాకు శాశ్వత పరిష్కారం చూపాలని త్వరలో కలెక్టర్‌ని కూడా కలవనున్నట్లు వారు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ డ్రైనేజీల మీద ఇల్లు కట్టుకున్న వారికి నోటీసులు పంపిస్తామని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు పడతాయని కాలనీ వాసులందరు మాకు సహకరించాలని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారులను కలిసిన వారిలో బిజెపి ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొండ్రు పిచ్చయ్య, అంబేద్కర్ కాలని బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య, మాల మహానాడు యువ నాయకులు గొట్టిముక్కల యోహాన్, సత్తెనపల్లి ఇశ్రాయేలు, కూకట్లపల్లి పెద్ద జ్ఞానయ్య, బొందలపాటి ఎలీషా, గోదా ప్రభాకర్, తూమాటి సతీష్, గుంటి ఈవెంట్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమిలో మెగా జాబ్‌మేళా



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జవహర్ నగర్ కాలనీలోని శ్రీ గౌతమి డిగ్రీ కాలేజ్, వికాస సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడినది. దేశంలో అత్యంత ప్రఖ్యాతిగాంచిన 16 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ గౌతమి విద్యా సంస్థల అధినేత కనుమర్ల గుండా రెడ్డి పాల్గొని విద్యా విద్యార్థులకు ఆయా కంపెనీ సంబంధించిన అపాయింట్మెంట్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా గుండా రెడ్డి మాట్లాడుతూ గౌతమి డిగ్రీ కళాశాలలో చదువుతున్న మా విద్యార్థులందరికీ వారు ఉన్నతికి అలాగే వారు స్థిరపడటానికి విద్యా ఉద్యోగం అవకాశాలు కల్పించడమే మా సంస్థ ధ్యేయమని తెలియజేశారు. ఈ జాబ్ మేళాన్ని అన్ని కంపెనీలు కోఆర్డినేట్ చేసిన సుధీర్ గారు 16 కంపెనీల సమన్వయ పరచగా 244 మందికి నియమాక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఏ నాగేంద్రబాబు ప్రిన్సిపాల్స్ కాశీశ్వర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవికుమార్, ఉస రవి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## ముగిసిన 17వ విడత సామాజిక తనిఖీ

సంతమాగులూరు మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమము శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగింది మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రజావేదిక కార్యక్రమం లో ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి ఏపిడి సింగయ్య డి వివో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు ఇంకా ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఎండిఓ జ్యోతిర్మయి ఏపీవో బాలకృష్ణ నాయక్ వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు పాల్గొన్నారు

## అక్రమంగా విక్రయిస్తున్న దీపావళి టపాసులు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రీకాంత్



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలం చిన్నారి కట్ల జంక్షన్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా రు. 8 వేలు విలువ చేసే దీపావళి మందు సామాగ్రిని ఎస్సై శ్రీకాంత్ పోలీసులతో దాడి చేసి పట్టుకున్నారు. అనధికారికంగా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా దీపావళి మందు సామాగ్రి విక్రయించినట్లయితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు చూసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటీ స్తూ టపాసులు కాల్చాలని ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు.

## పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన సిఐ, ఎస్సైలు



పొదిలి, మేజర్‌న్యూస్:స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సీఐ రాజేష్, ఎస్సై వి.వేమనతో కలిసి మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి నీరు పోశారు. కాలుష్య నివారణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



## శరభారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే తాడిపత్రి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామం మాజీ సర్పంచ్ నూనె శరభారెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకుని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ త్రిపురాంతకం మండల వైసీపీ నాయకులతో కలిసి వచ్చి శరభా రెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే చంద్ర శేఖర్ శరభారెడ్డినీ పరామర్శించి విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెంట మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పోలిరెడ్డి జెడ్పిటిసి సభ్యులు జాన్ పాల్, మురారి గాలయ్య యాదవ్, శేషం రంగబాబు నాయుడు, కంచుపాటి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు గంటా నారాయణరెడ్డి, నూనె నరసింహారెడ్డి వైపాలెం జడ్పిటిసి సభ్యులు చేదురి భాస్కర్, మాజీ సర్పంచ్ గుమ్మ గురవయ్య, ఎర్రగొండపాలెం త్రిపురాంతకం మండలాల వైసీపీ నాయకులు, అభిమానులు, ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలి: ఎంపిడివో




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతినెలా మూడవ శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతుందని వీటికి ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం తరువాత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని పర్యావరణ పరిరక్షణ కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు.

## నవధాన్యాల ఫీల్డ్‌ను పరిశీలన



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి గ్రామ రైతు సాధికార సంస్థ కమ్యూనిటీ నేషనల్ ఆధ్వర్యంలో గ్రామంలో 20 లీటర్ల బ్రహ్మాస్త్రం కషాయం ప్రకృతి వ్యవసాయ విభాగం సామూహికంగా తయారు చేయడం మం డల అగ్రికల్చర్ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధీనంలో చేపట్టారు శనివారం జరుగుమల్లిలో గ్రామంలో ధనలక్ష్మి నవధాన్యాల ఫీల్డ్‌ను సందర్శించారు. రైతులందరూ కూడా ఈ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో కషాయాలు పిచికారి చేస్తే పంటలన్నీ కూడా బాగుంటాయని చేయడం కూడా అరికట్టొచ్చని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ, రాజ్యలక్ష్మి, సుకన్య పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి రహదారిపై లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి



బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని వెదుళ్ళపల్లి జాతీయ రహదారిపై చీరాల నుండి బాపట్ల వైపు బైక్ పై వస్తున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వెదుళ్ళపల్లి చోటుచేసుకుంది. మృతుడు తొమ్మిదో వార్డు చిల్లర గొల్లపాలెం చెందిన కొమ్మనబ్రోయిన శ్రీనివాసరావుగా గుర్తింపు. ఘటన స్థలానికి పోలీసులు చేసుకొని కేసు విచారన చేపట్టారు.

సూర్య www.suryaa.com





## స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

బాపట్ల మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ భవన్నారాయణ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన హైకోర్టు జడ్జి బొప్పాడి కృష్ణమోహన్ కుటుంబం. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల మేజర్‌న్యూస్: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో యస్.ఈ కార్యాలయంలో సూపర్ జి.యస్.టీ – సూపర్ సేవింగ్స్ మరియు 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మొక్కను నాటి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్ ని పరిశీలించి, సూపర్ జి.యస్.టీ – సూపర్ సేవింగ్స్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ గ్లోరియా , తాసిల్దార్ సలీమా, పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఎస్.ఈ అధికారులు, మునిసిపల్ సిబ్బంది,ఎలక్ట్రికల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూర్యలంక బీచ్‌ను షూటింగ్ స్పాట్ చేయండి

బాపట్ల మేజర్ న్యూస్ పర్యాటక కేంద్ర మైన సూర్యలంక బీచ్‌ను సినిమా షూటింగ్‌లకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను సినీ దర్శకుడు,'మా–ఏపీ' వ్యవస్థాపకులు దిలీప్ రాజా కోరారు. ఈ మేరకు ఆయన శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం అందజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధిలో సూర్యలంక బీచ్ భాగం కాగలదనే ఆశభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. నటే నటులకు, సాంకేతిక నిపుణులకు షూటింగ్ సమయంలో వసతి, షూటింగ్‌ల కోసం మండువాలోగిలి ఇల్లు, పోలీస్ స్టేషన్ కనీస అవసరాలని దిలీప్ రాజాతెలిపారు. ఇందుకోసం రాయితీతో నిర్మాతలు అద్దే చెల్లిస్తారన్నారు. సముద్రం దగ్గర హీరో హీరోయిన్ల మాంటేజెస్, బోటింగ్, ఛేజింగ్ సన్నివేశాలను చిత్రీకరణకు సూర్యలంక బీచ్ అందమైన లోకేషన్ అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగ జిల్లా కలెక్టర్‌ను కలిసిన బృందంలో నిర్మాత పూసపాటి పవన్ కుమార్,నటుడు మిలటరీ ప్రసాద్ ఉన్నారు.

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యం కావాలి: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్రనిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. పురపాలక సంఘం, జి.యస్.డబ్ల్యూ.ఎస్ డిపార్ట్మెంట్‌వారి ఆధ్వర్యంలో స్థానిక యన్.ఆర్.అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతినెల స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెత్తాచెదారం







తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొల గించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామ న్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచిం టచారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రం గా తీర్చిది ద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య పలువురు, కౌన్సిలర్లు, అధికా రులు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం,మోపర్రు గ్రామానికి చెందిన కొడాలి షణ్ముగనాథ్ మరియు చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన తుర్ల షడ్రక్ కిరణ్ కుమార్,మరియు వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన వెలివల ఉపేంద్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ స రూపం లో మోపర్రు గ్రామం కు చెందినకొడాలి షణ్ముగనాథ్ కు రూ 3,00,000 లు,వలివేరు గ్రామంకు చెందినతుర్ల షడ్రక్ కిరణ్ కుమార్ కు రూ 2,50,000 లు,చావలి గ్రామ నివాసివెలివల ఉపేంద్ర కు రూ 70,000 లు,మొత్తం




రూ 6,20,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి రూపం లో శనివారం మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు అందించారు. ఈ కార్యక్రమంలో వేమూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్,మాజీ వేమూరు ఎంపీపీ,సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ దండే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల సైకిళ్లు పంపిణీ లక్ష్యం: గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు గురకాయపాలెం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా 356 సైకిళ్లపంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల సైకిళ్లు పంపిణీ చేయాలనే సంకల్పంతో, ఈ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల్లో నివసించడం వల్ల పిల్లలు చదువు మధ్యలో మానేయకూడదనే సంకల్పంతో, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత సైకిళ్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామీణ విద్యా పురోభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి చిన్నారి విద్యావకాశం పొందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డిఇఓ పురుషోత్తం, డిప్యూటీ డిఈఓ గంగాధరరావు, ఎం ఈఓ 2 కెవి శ్రీనివాసరావు తహసిల్దార్ శ్రీ చరణ్ పాల్గొన్నారు.




# పోలీస్ అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం

సూర్య ప్రతినిధి బాపట్ల

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ భరోసా కల్పించారు. వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పి. వెంకట స్వామి గారు ఇటీవల గుండెపోటుతో మరణించారు. అయన సతీమణి హేమలత గారికి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ గారు స్వయంగా లక్ష రూపాయల అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్ ను అందజేసినారు. బాపట్ల జిల్లా జె.పంగులూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే హెచ్.సి 3939 పి. వెంకట స్వామి గారు ఇటీవల గుండెపోటుతో మరణించారు. అయన సతీమణి హేమలతకు లక్ష రూపాయలు అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్ ను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో



అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బందిని కోల్పోవడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపర్డేంట్ కే.రాధ, పాల్గొన్నారు.

# విద్యుత్తు రాయితీకి ఆక్వా రైతుల జాబితా సిద్ధం చేయాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

విద్యుత్ రాయితీ పొందడానికి ఆక్వా రైతుల పేర్లను గ్రామ సచివాలయాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఆక్వా చెరువులకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ రాయితీని మరింత విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ చెప్పారు. ఒక యూనిట్ విద్యుత్తుకు ఒక రూపాయి 50 పైసలు రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఆక్వా రైతులందరికీ ఈ రాయితీని వర్తింప చేస్తున్న నేపథ్యంలో నెల రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అసైన్డ్ భూముల నిర్ధరణ చేయించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి కౌసల్యం వర్క్ ఫర్ హెూమ్



శిక్షణ ముగించాలన్నారు. ఏపీ సేవ పేమెంట్ పెండింగ్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు పొందడంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా ప్రజలు సచివాలయాల ద్వారా అత్యధికంగా ప్రభుత్వ సేవలు ఉండడం సంతోషదాయకమన్నారు. ప్రజలను చైతన్యపర్చడం ద్వారానే సాధ్యమైందన్నారు. పాన్ కార్డు నవీకరణ పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థుల ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. అపార్ ఐడిలను గడువులోగా నమోదు చేయాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విచారణ చేపట్టాలన్నారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారులందరికీ ఆధార్, బయోమెట్రిక్ నవీకరణ వేగంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతిగృహాలలో తాగునీరు కాలుష్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, గాలి దేముడు, వ్యవసాయ శాఖ డీడీ అన్నపూర్ణ, డీఈవో పురుషోత్తం, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, సచివాలయాల కోఆర్డినేటర్ పి యశ్వంత్, మండల, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

## నిబంధనలకనుగుణంగా విక్రయాలు, నిల్వలు ఉండాలి – జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దీపావళి పండుగ సందర్భంలో నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించినా లేదా నిల్వ ఉంచిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు నిర్వహించే వారు లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. బాణసంచాలు లేదా పేలుడు పదార్థాలను ఇళ్లలో నిల్వ ఉంచరాదని, శాశ్వత లేదా తాత్కాలిక లైసెన్సు పొందిన దుకాణాల్లో మాత్రమే విక్రయాలు జరగాలని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకుని మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం ఉన్న వస్తువులు ఉంచరాదని, డ్రమ్ములలో నీరు, ఇసుక మరియు ఇతర అగ్నిమాపక సామాగ్రి తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. అలాగే, షాపు పరిసరాల్లో చేయవలసినవి, చేయకూడనివి గురించి స్పష్టమైన సూచనలు ఉన్న బోర్డులు ప్రదర్శించాలన్నారు. చిన్న పిల్లలను బాణసంచా దుకాణాల్లో విక్రయాల కోసం ఉంచరాదని, లైసెన్సు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లాలో అక్రమంగా టపాసులు తయారు చేసే వారు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై నిఘా ఉంచాలని ఎస్పీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యుత్ షాట్ సర్క్యూట్‌కు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకా ణాల వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రమాదాలను నివారించగలమని ఎస్పీ పేర్కొన్నారు. అంతే కాకుండా టపాసులు విక్రయించే ప్రదేశంలలో నిరం తరం డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచామన్నారు. దీపావళి సందర్భంగా ఏదైనా అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకున్నా లేదా అత్య వసర పరిస్థితులు ఎదురైనా వెంటనే ఫైర్‌స్టేషన్ నంబర్ 101కి, పోలీస్ డయల్ 100/112లకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అంది ంచాలని ఎస్పీ సూచించారు. పోలీసు వారి నిబంధ నలను ఎవరు ఉల్లంఘించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.



### జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన తేళ్ల అరుణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మిశెట్టి రమాదేవి, మహిళాభ్యుదసమితి కోశాధికారి బీరం అరుణలు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం వడ్డెరల సంక్షేమానికి సంబంధించి, శక్తిసదన్ మహిళల సంరక్షణ గురించి వివరించారు.

### ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'పై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి రిజిస్ట్రార్ హరిబాబు వారి ఆదేశాల మేరకు విద్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే అంశంపై విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమణి సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపల్ నిర్మలమణి మాట్లాడుతూ భారతదేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి అమెరికా విధించిన ప్రపంచ సుంకాల ప్రభావము ప్రధాని నరేంద్రమోడీ జీ ప్రవేశపెట్టిన మేకింగ్ ఇండియా, ఆత్మా నిర్భర్ భారత్ వంటి దార్శనిక కార్యక్రమాలపై ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ అకడమిక్స్, ఓఎస్‌డి ప్రొఫెసర్ రాజమోహన్, వాణిజ్య విభాగ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎకనామిక్స్ ట్రెండ్స్ మరియు ప్రజెంటేషన్ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌లో తమ అనుభవాన్ని అందించారు.



### ఎమ్మెల్యే బిఎన్‌ను కలిసిన మార్కెటింగ్ శాఖ ఏడి వరలక్ష్మి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బివిన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శనివారం స్థానిక శాసనసభ్యులు విజయ్‌కుమార్‌ను జిల్లా మార్కెటింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వరలక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ యాక్షన్ ప్లాన్ రుణాలను అందించాలి

## – మంత్రి స్వామితో సుజన్ మాదిగ బృందం –



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే యాక్షన్ ప్లాన్ రుణాలను సత్వరమే అందించాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగకోరారు. ఎంఎస్‌పిఎస్ ప్రతినిధుల బృందంతో శనివారం టి.నాయుడుపాలెంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, యాక్షన్ ప్లాన్ రుణాలను సత్వరమే అందజేయాలని, మంత్రి దృష్టికి తీసుకురాగా దీనిపై స్పందించిన మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ ఆఖరి నాటికి, ఎస్సీ యాక్షన్ ప్లాన్ రుణాలను అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, కత్తి రాజేష్, శ్రీవిద్య ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కవిల యలమంద, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కొత్త మామిడిపాలెంలోని పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఇతర పోలీసు అధికారులతో కలిసి ట్రైనింగ్ సెంటర్ పరిసర ప్రాంతాలు, మౌలిక సదుపాయాలు, బ్యారక్‌లు, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. వంట గదిలో అపరిశుభ్రత ఉండటం గుర్తించి వెంటనే మార్పులు చేయాలన్నారు. డైనింగ్ హాల్‌లో తలుపులు, పెయింటింగ్‌తో బాటు, పైకప్పు నుండి కారుతున్న వర్షపు నీరును గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డీటీఓ ఏవో రామ్మోహన్‌రావు, పోలీస్ క్లినిక్ డాక్టర్ భానుమతి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సీఐ విజయకృష్ణ, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# జాగ్రత్తలతో బాణాసంచా కాల్చాలి

## బాణాసంచాకు చిన్నపిల్లలను దూరంగా ఉంచాలి

## మీడియాతో ఉషా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ వై. సునీల్ కిషోర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దీపావళి బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒంగోలు అంజయ్య రోడ్డులోని ఉష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ వై.సునీల్ కిషోర్ పేర్కొన్నారు. హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డాక్టర్ సునీల్‌కిషోర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. బాణసంచా కాల్చే సమయంలో చర్మం కాలే ముప్పు ఎక్కువగా ఉంటుందన్నారు. కాళ్ళు, చేతులు, వీళ్ళ ప్రాంతంలోని చర్మం గాయపడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆరు బయట ప్రాంతాలలోనే టపాసులు కాల్చడం మంచిదంటారు. ఇంటి కారిడార్, ఇంటిపై ప్రాంతాలలో టపాసులు కాల్చవద్దన్నారు. బాణసంచా కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించడం మంచిదన్నారు. సిల్క్ దుస్తులు ధరిస్తే ప్రమాదం అన్నారు. టపాసులను దూరంగా ఉండి వెలిగించాలన్నారు. టపాసులు వెలిగిం చేటప్పుడు కళ్ళజోడు పెట్టుకోవడం మంచిది అన్నారు. చిన్నపిల్లల్ని ఎత్తుకొని టపాసులు కాల్చవద్దన్నారు. టపాసులు కాల్చే వారి పక్కన చిన్నపిల్లలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా పొగ వచ్చే టపాసులు కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. చేతిలో టపాసులు పేలితే వెంటనే వైద్యున్ని సంప్రదించాలన్నారు. పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే టపాసులు వల్ల చెవి, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కళ్ళజోడు పెట్టుకొని కాల్చాలని సూచించారు.

### చెకుముకి సంబరాలు విజయవంతం



మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మార్కాపురం పట్టణంలో వివిధ పాఠశాలలలో శనివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సంబరాల పరీక్షల్లో 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను నారాయణ టెక్నో స్కూల్లో ఆ పాఠశాల ప్రిన్సిపల్ చిదా కిషోర్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వర రావు, ఏనుగుల శివలు ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీదేవి, సైన్స్ ఉపాధ్యాయుని రాణీరాధ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌరశక్తితో పర్యావరణానికి మేలు



దర్శి,మేజర్‌న్యూస్: సౌర శక్తితో పర్యావరణానికి మేలు జరగడంతో పాటు విద్యుత్ వినియోగదారులకు డబ్బులు కూడా ఆదా అవుతాయని దరిశి విద్యుత్ శాఖ ఈఈ పి.శ్రీనివాసులు అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈఈ శ్రీనివాసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శి డివిజన్ ఆఫీసు నుండి డీస్పీ ఆఫీసు, పీజీఎన్ కాంప్లెక్స్, క్లాక్ టవర్ సెంటర్ మీదుగా ఎంపీడీఓ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జి.ఎస్.టి ఆఫీసర్ సుధాకర్, తహసిల్దార్ శ్రావన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రావు, ఎంపీడీఓగా కల్పన, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య వినియోగ దారులు సబ్ డివిజన్ పరిధిలోని దర్శి టౌన్, దర్శి రూరల్, ముండ్లమూరు, తాళ్ళూరు కురిచేడు సెక్షన్ లలోని ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.




## పాండురంగపురం రోడ్డులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాండురంగాపురం రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నెలకు సంబంధించిన ప్రధాన అంశం 'శుభ్రమైన గాలి'గా నిర్ణయించబడింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా హాజరై సభనుద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యత వహించాలనే అంశాన్ని ఆయన తెలియజేశారు. పరిశుభ్రమైన గాలి మన ఆరోగ్యానికి మౌలికమైన అంశమని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉపయోగించే క్రమంలో భారీ ఎత్తున సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ వాహనాల కాలుష్యాన్ని తగ్గించడం, చెట్లు నాటడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన గాలి ఆరోగ్యకరమైన జీవితం అనే నినాదంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఇ జి.ఆంజనేయులు, ఆర్డీఓ గ్లోరియ, తాసిల్దార్ సలీమా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో కుటుంబ సాధికారిక సారదులు కెఎస్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దోసపాటి నరసయ్య అధ్యక్షతన నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు తండ్రి ముక్కు నరసారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని కెఎస్‌ఎస్ సభ్యులకు శిక్షణ, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించితెలియజేయడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు 60 ఓటర్స్ ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని గ్రామ పార్టీ లేక మండల పార్టీ లేక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ గాయం తిరుపతి రెడ్డి మండల సొసైటీ ఛైర్మన్ కుందూరు నారాయణ రెడ్డి, ఎయంసి డైరెక్టర్లు గాయం క్రిష్ణరెడ్డి, కూడలి రోశయ్య సొసైటీ డైరెక్టర్ వేసపోగు రాజేష్, యూనిట్ ఇంచార్జ్ రెడ్డెం తిరుపతి రెడ్డి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కత్తి తిరుపాలు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, దేవిరెడ్డి రాజారెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర తిరుపతి రెడ్డి, చీకటి వెంకసుబ్బయ్య, తాతపూడి బుజ్జి గంగాధర్, మారంరెడ్డి వెంకటేశ్వర్లు, యేండ్లురి అశోక్, తిమ్మారెడ్డిపల్లి చెరువు ప్రెసిడెంట్ ముక్కు శ్రీనివాసరెడ్డి, బూత్ ఇంచార్జి బద్దేపూడి నాగయ్య, ఉప సర్పంచ్ ఆవుల బాల కాశి రెడ్డి, కెఎస్‌ఎస్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా దీపావళి టపాసులు అమ్మితే వారిపై చర్యలు: ఎస్సై

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో అనుమతి లేకుండా దీపావళి టపాసులు అమ్మితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. కొండపి మండల పరిధిలోని దీపావళి మందు గుండు సామాగ్రి అమ్మే వ్యాపారస్తులకు తెలియజేయమటమేమనగా రాబోయే దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా దీపావళి మతాబులు అమ్మే వ్యాపారము చేయాలి అనుకునేవారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని ఈ లైసెన్సు కొండపి సీఐ సర్కిల్ ఆఫీస్ నందు ఫైర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో లైసెన్స్ పొందగలరన్నారు. లైసెన్స్ లేనియెడల దీపావళి మందులు అమ్ముతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలియజేశారు.

# 'సూపర్ జీఎస్టీ'తో ప్రజలకు ఎంతో మేలు

### నగరంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'పై అవగాహన బైక్ ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శనివారం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీరు కట్టా వేంకటేశ్వర్లు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటి కమీషనర్ ఆర్. సుశీలా, జిల్లా జీఎస్టీ డిప్యూటి కమీషనర్ ఎం.సత్యప్రకాష్ ఆధ్వర్యంలో అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని విద్యుత్ భవన్ నుండి కాపు కల్యాణ మండపం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలిలో ఇంధన శాఖ, ట్రాన్స్‌పోర్టు డిపార్ట్మెంట్, జీఎస్టీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎస్టీని తగ్గించడం వల్ల ప్రజలకు ఎంతో డబ్బు ఆదా అవుతుంది అని ప్లకార్డులు ప్రదర్శించారు. అంతే కాకుండా పిఎం సూర్యఘర్ పథకంలో ఉపయోగించె ప్యానల్, పరికరాల మీద జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతం తగ్గించడం ద్వారా నిర్మాణ






ఖర్చు తగ్గదలతో పాటు, విద్యుత్ ఆదాతో పాటు నాణ్యమైన చౌక విద్యుత్ లభిస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తిలో భాగం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ హరిబాబు, ఏగ్జిక్యూటివ్ ఇంజినీర్, టెక్నికల్ పాపారావు, సీనియర్.అక్కౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు, జీఎస్టీ అధికారులు, ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ అధికారులు, జీఎస్టీ డిపార్ట్మెంట్ అధికారులు, సోలార్ వెండార్స్ పాల్గొన్నారు.

# పాలక బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలి





**మొదటి పేజీ తరువాయి** చేసుకుంటూ పాకలబీచ్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్‌తో కలిసి బీచ్ పరిసర ప్రాంతంలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జేడి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, సిపిడిసిఎల్ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, పర్యాటక శాఖ అధికారి శ్రీరమ్య, ఆర్టీసి ఆర్‌ఎం సత్యనారాయణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి "చెకుముకి సైన్స్ సంబరాలు- 2026" కార్యక్రమం శనివారం పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్‌తో ప్రారంభమయ్యాయి. చీమకుర్తిలోని గవర్నమెంట్ హై స్కూల్ నందు పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసిన జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జెవివి చీమకుర్తి మండల శాఖ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చలువాది రమేష్, ట్రెజరర్ బి ఆంజనేయులు, అంబటి వీరారెడ్డి, హెడ్మాస్టర్ షణ్ముఖ కుమార్, కే వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు హైస్కూల్స్ లోని 8,9,10 వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. నవంబర్ 1న మండల స్థాయి, నవంబర్ 23న జిల్లాస్థాయి, డిసెంబర్ 12,13,14 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయని తెలిపారు.




## ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటుకు ధారదత్తం

### డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలులోకి తీసుకు వచ్చిన వైద్యకళాశాలను కూటమి ప్రభుత్వం పేదవాడికి అందుబాటులో లేకుండా ప్రైవేటుకు ధారదత్తం చేసేందుకే ప్రయత్నిస్తోందని, దానిని అడ్డుకునేందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, దర్శి, సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకుల బొట్ల రామారావు హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయటం సమంజసం కాదని పేదవారు వైద్యం అందక ఎన్నో ఇబ్బందులు పడతారని అన్నారు. కావున ఇటువంటి చర్యలను పార్టీ పరంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి రాష్ట్ర గవర్నర్‌కు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రజల నుండి సంతకాలు సేకరించారు. రచ్చబండ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు గారు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి రామచంద్ర రావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వెలిగండ్ల మండల పరిధిలో శనివారం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయావరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహ బూబ్ బాషా, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, ఎస్సై కృష్ణ పావని, డిప్యూటీ ఎంపీడీవో సంధ్యారాణి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ల రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ నాయక్, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినే టర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు చెట్లు నాటాలి: ఎంపిడివో నాగలక్ష్మి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ మీకు అనుకూలమైన ప్రదే శాలలో లేక మీ ఇంటి ఆవరణలో చెట్లు నాటాలని అందువల్ల మీరు నివసి ంచు ప్రదేశాలలో కాలుష్యం లేని సమాజానికి దోహదపడతారని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నిజాం పట్నం గ్రామపంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎంపీ డీవో నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహి ంచారు. మోటార్ బైకులు వద్దు సైకిల్ ముద్దు అనే నినాదాంతో నిజాంపట్నంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సర్పంచ్ కట్ట పోలేరమ్మ, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ కేసనబాబురావు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## శ్రీనివాస యాదవ్‌కి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నివసించుచున్నటువంటి ఓబిలిబోయిన శ్రీని వాసులు యాదవ్ అనారోగ్య సమస్యలతో మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్నటువంటి బి.సి.సంఘ రాష్ట్ర మహిళా కార్యదర్శి జాడి.శ్వేత పరామర్శించారు. ఆమె వెంట బిసి సంఘ నాయకులు డాక్టర్ జె.వి.నారా యణ, ఓ.వెంకటయ్య యాదవ్, పి.మణి చైతన్య, బి.సి. సంఘ గిద్దలూరు మండల అధ్యక్షుడు అద్దంకి మధుసూ ధనరావు, వర్రా భూపాల్, సింగరి సుబ్రహ్మణ్యం, బాల చెన్నయ్య, బాలయ్య యాదవ్, శోభన్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాసుల కుటుంబాలను బిసి సంఘ రాష్ట్ర మహిళా కార్యదర్శి జాడి శ్వేతా పరమశించారు.

## రాజ్యాంగం అమలులో పాలకుల వివక్ష తగదు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల అంబేద్కర్ భవన్ నందు ప్రజావేదిక ఐక్య క్రిష్టియన్ జేపీసీ గెట్ టుగెదర్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమ ములో ప్రజావేదిక క్రిస్టియన్ జేపీసీ వ్యవస్థాపకులు గుమ్మడి ఏసురత్నం అధ్యక్షత వహించారు. చీరాల నియోజకవర్గము నుండి పాస్టర్ ప్రజా వేదిక నాయకులు పాల్గొన్నారు వక్తలు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ అమలలో పాలకులు వివక్షత చూపుతున్నారని ఇందుకు నిదర్శనం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌర వ బి.ఆర్ గవాయి గారిపై దుండగులు మతోన్మాదులు చెప్పు విసరడం, సీనియర్ ఐపీఎస్ సీనియర్ అధికారి గౌరవ పూరణ్ కుమార్ ఆత్మహత్య వెనుక ఉన్నటువంటి కుట్రకోణాన్ని సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న ల తోటి బాబురావు గూడూరి శివరాం ప్రసాద్ ,భగవాన్ దాస్ ,తాడి బోయినపోయిన లక్ష్మీప్రసాద్ పాస్టర్ల యూనియన్ నాయకులు రతన ప్రకాష్ జల్ల రాజేష్ పాస్టర్ పేర్ని రత్న రా జ్ చార్లెస్ పిన్ మరియు కొంతమంది పాల్గొని ప్రసంగించారు.



## స్ప్రింగ్ బోర్డు స్కూల్‌లో గ్రీన్ దీపావళి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్ప్రింగ్ బోర్డ్ స్కూల్‌లో గ్రీన్ దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పటాకులు లేకుండా పండుగ జరుపుకోవాలని సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ డా.జే.వి.నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "దీపావళి అంటే వెలుగు, సంతోషం, మంచితనం విజయానికి ప్రతీక. మనం పటాకులు కాల్చకుండా దీపాలు వెలిగిస్తూ పర్యావరణాన్ని కాపాడాలి. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ పర్యావరణ స్నేహపూర్వక దీపాలు, అలంకరణలు తయారు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాడి శ్వేత మాట్లాడుతూ ఈ పండుగలో ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటాలని, పటాకులు కాకుండా ప్రకృతి రక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన కల్గివుండి, దానిని పెంపొంది చుకునే దిశగా పయనించాలని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి విశ్వరూపం అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల్లో చెకుముకి సైన్స్ సంబరాల ను నిర్వహించున్నదని, దీనిలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు నందు పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి-2 బొర్రా వెంకట రత్నం ప్రశ్నపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె శివ నాగేశ్వర రావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నమ్మకూడదని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జనవిజ్ఞాన వేదిక కొమరోలు మండల అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య మాట్లాడుతూ మండలంలో వివిధ ఉన్నత పాఠశాలల్లో 8,9,10 చదువుతున్న 400మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు ఉపాధ్యా యులు, యస్ శ్రీనివాసులు, పి.మురళీకృష్ణ, పియస్ చంద్రమౌళి, యమ్.రఘురామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలపై కూటమి కక్ష సాధింపు

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఈపురుపాలెం నేతాజీ యూనియన్ దగ్గర రచ్చబండ కార్యక్రమం నిర్వహి ంచారు. కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. మెడికల్ కళాశాలపై కూటమి జరుగుతున్న విషయాలపై వివరిం చారు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీల కు లు మోదుగుల బసవపున్నారెడ్డి గారు, చీరాల మండల పరి ధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై సదస్సు

బాపట్ల మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ భవనం నందు మేధో మదన సదస్సు పేరిట రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జై భీమ్‌రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య, సిపిఎం ,సిపిఐ, వైఎస్ఆర్‌సిపి నాయ కులు, కాంగ్రెస్ నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రపై ప్రత్యేక దృష్టి అభినందనీయం



బాపట్ల మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమే స్వచ్ఛ ఆంధ్ర పై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, అధికార యంత్రాంగాన్ని సైతం అప్రమత్తం చేసి విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు వాడవాడలా చేపట్టడం అభినందనీయం అని ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ సైనికుల అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం కొత్త నందాయ పాలెం లో సర్పంచ్ శ్రీమతి ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, కొత్త నందాయ పాలెం గ్రామాన్ని వాయు కాలు ష్య రహిత గ్రామంగా ఏ విధంగా తీర్చిది ద్దుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించి, మొక్కలు నాటె కార్యక్రమాన్ని చేపట్టారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి తో పాటు సచివాలయం సిబ్బందిని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ప్రశంసించారు.కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయి వర్ధన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కొల్లూరు,మేజర్ న్యూస్: ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజనీ అన్నారు. శనివారం కొల్లూరు అంగ న్వా డి కేంద్రంలోని పరిసరాలను సూపర్వైజర్ రజనీ ఆధ్వ ర్యం లో అంగన్వాడీ కార్యకర్తలు పరిశుభ్రం చేశారు. అనం తరం రజని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను పెంచా లన్నా రు. అంగన్వాడీ కార్యకర్త సత్య వతి, తల్లులు పాల్గొన్నారు.



## పల్లెకోనలో పరిసరాల పరిశుభ్రత ర్యాలీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పల్లికోన గ్రామం లో శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సం దర్భంగా గ్రామంలోని విధులలో ర్యాలీ నిర్వహించారు.పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే వాటిని పోషించాలి అనే నినా ధాలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, పల్లికోన ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,గ్రామ మాజీ సర్పంచ్ మండవ రామ కోటేశ్వరరావు, పురమా నాగరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### కాలినడకన ప్రకాశం భవనానికి

# కలెక్టర్ రాజాబాబు

**వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో భాగస్వాములు కావాలి**

**ప్రకాశం భవనంలో మొక్కలు నాటిన కలెక్టర్ పి.రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వాయు కాలుష్యాన్ని తగ్గించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. రోజువారీ కార్యక్రమాల్లో ఈ దిశగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా ప్రతినెలా మూడవ శనివా రం ప్రత్యేక ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'క్లీన్ ఎయిర్' ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా



వ్యాప్తంగా నిర్వహించా రు. ఇందులో భాగంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని నివారించేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అనుసరించాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు కలెక్టరేట్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, డీఈవో కిరణ్ కుమార్, సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఆయేషాబేగం, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, పాల్గొన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో ఇతర అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు కలెక్టర్ రాజాబాబు. తన నివాసం నుంచి కలెక్టరేట్‌కు నడుచుకుంటూ వచ్చారు.

# బిపిఎస్‌కు లైన్ క్లియర్

**త్వరలో రానున్న మార్గదర్శకాలు - అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం**

**స్కీం అమలైతే ఓఎంసికి ఆర్థిక కష్టాల నుంచి ఉపశమనం - ఈపాటికే అమలులో ఎల్ఆర్ఎస్**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: అక్రమ కట్టడాలను సక్రమ కట్టడాలుగా మార్చుకునేందుకు నిర్దేశించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్) అమలుకు లైన్ క్లియర్ అయ్యింది. బిపిఎస్‌కు సంబంధించిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించిన గజిట్ నోటిఫికేషన్‌ను రెండు రోజుల కిందట విడుదల చేసింది. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు కొద్దిరోజుల్లో వెలువడనున్నాయి. ఈపథకం అమలైతే ఒంగోలు నగరపాలక సంస్థకు పెద్ద మొత్తంలో నిధులు సమకూరనున్నాయి. దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కార్పొరేషన్‌ను ఈ స్కీం ద్వారా వచ్చే నిధులు కొంతమేర ఆదుకోనున్నాయి.



**క్రమ బద్ధీకరించుకోవాల్సిన కట్టడాలు ఇవే..**

బిపిఎస్ స్కీం ద్వారా ఈ ఏడాది ఆగష్టు 31కి ముందు అనుమతులు తీసుకోకుండా చేపట్టిన నిర్మాణాలు, అదనపు అంతస్తులు, అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన కట్టడాలను క్రమ బద్ధీకరిస్తారు. అంటే ఇప్పటి వరకు అక్రమ కట్టడాల జాబితాలో ఉన్న ఈ కట్టడాలను ఈస్కీం ద్వారా క్రమ బద్ధీకరించుకుంటే అవి అధికారికంగా సక్రమమైనవిగా మారుతాయి. 2024లో ఈ స్కీం నిలిచిపోయింది. అప్పట్లో ఈస్కీం ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థకు కొంత ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఇప్పుడు తిరిగి మరోసారి స్కీం అమలుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుండటంతో మారోసారి ఈ స్కీం ద్వారా ఒంగోలు కార్పొరేషన్‌కు ఆర్థిక వనరులు సమకూరనున్నాయి.

**ఒంగోలులో అధికంగా అక్రమ కట్టడాలు**

ఒంగోలు నగరంలో అధికంగా అక్రమ కట్టడాలు ఉన్నాయి. 2024 సంవత్సరంలో సుమారు 150 అక్రమ కట్టడాలను గుర్తించి అధికారులు వారికి నోటీసులు జారీ చేశారు. ఇవి అధికారులు అధికారికంగా గుర్తించిన కట్టడాలు మాత్రమే. అనధికారిక లెక్కల ప్రకారం సుమారు 300 నుంచి 400 వరకు అక్రమ కట్టడాలు ఉంటాయని ఓ అంచనా. ఇందులో భారీ అపార్ట్‌మెంట్ల నుంచి మొదలు కొని డూప్లెక్స్ నిర్మాణాలు, చిన్నా చితకా కట్టడాలు అనేకం ఉన్నాయి. ఇందులో అనుమతులు తీసుకోకుండా చేపట్టిన నిర్మాణాలు, అదనపు అంతస్తులు సుమారు 200 వరకు ఉంటాయని సమాచారం. అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన కట్టడాలు కూడా అదేస్థాయిలో ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

**బిపిఎస్ వరం లాంటిది**

అక్రమ కట్టడాలను రెగ్యులర్ చేసుకునేందుకు నిర్దేశించిన ఈ స్కీం భవన నిర్మాణదారులకు వరం లాంటిది. అదే క్రమంలో ఈ స్కీం అమలు ద్వారా స్థానిక సంస్థలుగా ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు ఆర్థిక వనరులు సమకూరుతాయి. స్కీం సక్రమంగా వినియోగించుకుంటే అటు నిర్మాణ రంగంలో ఉన్న వారికి ప్రయోజనం చేకూరుతోంది, ఇటు ఒంగోలు కార్పొరేషన్‌కు ప్రయోజనం ఉంటుంది.

**అమల్లో ఉన్న ఎల్ఆర్ఎస్**

ఈపాటికే లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అమల్లో ఉంది. ఇది అనధికారిక లే అవుట్లను క్రమ బద్ధీరించుకునేందుకు నిర్దేశించిన స్కీం. ఈ స్కీం కింద ఈ ఏడాది జూన్ 30లోపు రిజిస్ట్రేషన్‌లు జరిగిన అనధికారిక లే అవుట్లను రెగ్యులర్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ స్కీం కింద అనధికారిక లే అవుట్లను క్రమ బద్ధీకరించుకునేందుకు గాను దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 23 వరకు గడువు ఉంది. ఇందు కోసం ఇప్పటి వరకు నగరపాలక సంస్థకు 94 దరఖాస్తులు వచ్చాయి. స్కీం దరఖాస్తుల గడువు ముగియనుండటంతో ఇంకా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోని అనధికారిక లే అవుట్ల మీద కార్పొరేషన్ అధికారులు ఈపాటికే చర్యలు చేపట్టారు. వారి హద్దురాళ్ళ తొలగించి, రోడ్లను ఛిద్రం చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు చేపట్టిన ఈచర్యలతో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఈపాటికే అమల్లో ఉన్న ఎల్ఆర్ఎస్, త్వరలో అమల్లోకి రానున్న బిపిఎస్ ద్వారా ఒంగోలు కార్పొరేషన్‌కు కోట్లలో ఆదాయం రానుంది. బిపిఎస్ అమల్లోకి రానుండటంతో నిర్మాణ రంగంలో ఉన్న వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవితం


**మొదటి పేజీ తరువాయి** స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకల రోడ్డు నుండి కందుకూరు రోడ్డు వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ పట్టణాలు, పల్లె సీమలు స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం నెలకొక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుచున్నదన్నారు. గ్రామాలను, పట్టణాలను స్వచ్ఛంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యము



ముఖ్యమన్నారు. గతంలో ఆరుబయట స్వచ్ఛమైన గాలితో నిద్రించే వారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ నెల స్వచ్ఛమైన గాలిని పెంపొందించడం అనే థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగరాయకొండలోని ప్రధాన రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. అలాగే చేపల మార్కెట్‌ను నవీకరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలో సింగరాయకొండలో అన్నాక్యాంటీన్‌ను కూడా ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులను సన్మానించి వారితో కలసి మంత్రి, అధికారులు ఫోటో దిగారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వర రావు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. మహిళలు ఇంట్లో పనికిరాని వ్యర్థ పదార్థాలను తడి చెత్త పొడి చెత్తగా విభజించి పంచాయతీకి అప్పగించాలని చెప్పారు. గ్రామపంచాయతీ సిబ్బంది వ్యర్థ పదార్థాలను వేరు చేసి వర్మ కంపోస్టు ఎరువులుగా తయారు చేసి రైతులు అందించడానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో అవసరం మేర పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని తెలిపారు. మేదరమెట్ల గ్రామంలో 80 లక్షలతో మురుగు కాలువలు నిర్మించామని, రెండవ దశలో మరో రెండు కోట్లతో సీసీ రోడ్లను, కాలువలను ఏర్పాటు చేయాడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్టీ కాలనీలో సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో 25 లక్షలతో సైడ్ కాలువలు మంజూరు చేశామని చెప్పారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 400 మంది విద్యా ర్థులకు సైకిల్ పంపిణీ చేశామని అన్నారు. జలజీవన్ మిషన్ కింద మూడు కోట్లతో తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. మేదరమెట్ట గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్యను తొలగించడానికి 700 కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ దిశగా అటవీ శాఖ అధికారులు ప్రతి ఇంటికి ఒక మొక్కను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల చిత్తశుద్ధితో అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను అమలు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా



మేదరమెట్ల సెంటర్లోని గాంధీ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేశారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి స్మార్ట్ బజార్ వరకు ప్రజలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్మార్ట్ బజార్ వద్ద రాష్ట్ర విద్య శాఖ మంత్రి రవికుమార్, జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ మొక్కలు నాటారు. అనంతరం మేదరమెట్ల గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతను ప్రారంభించారు. మేదరమెట్ల నుండి తమ్మవరం వరకు1.44 కోట్ల వ్యయంతో నిర్మించిన బీ.టీ రోడ్డును మంత్రి మరియు కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమ్మ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి, కాలుష్యం లేని ప్రయాణం చేయాలి: ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలిని పొందటం, కాలుష్యం లేని వాహనాలు నడపడం ద్వారా కాలుష్యం లేని ప్రయాణం చేయటం ఆరోగ్యానికి, సమాజానికి అన్నిటికీ మంచిదని ఎంపీడీవో ఎస్ సత్యం శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యాలయాన్ని శుభ్రం చేసి, మొక్కలు నాటి, స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞలు చేయించడం జరిగింది. అలాగే కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాలుష్యం లేని ప్రయాణానికి ముంగుర్తుగా సైకిళ్లపై ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారాన్ని ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, శనివారం నాడు కార్యాలయాలు, రోడ్లు, గ్రామాలు అన్ని స్వచ్ఛంగా ఉండేలా శుభ్రపరచడం, అనుకూలమైన చోట మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రయత్నించటం, కాలుష్య రహిత ఆంధ్ర కొరకు కాలుష్యం, పొగ రాని వాహనాలను వాడి రాబోయే తరాలకు స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించడం కోసం అందరం కలిసి చేయాలని తెలియజేశారు. అన్ని గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ, ఇతర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కొమరోలు గ్రేడ్ ఒన్ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, ఏపీఓ మహాలక్ష్మి, కార్యదర్శి జనార్ధన్, ఎంఆర్‌సి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.



## పార్వతీపురం చెరువుకు చేరిన సాగర్ నీరు

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కొటికలపూడి చెరువుకు సాగర్ జలాలు చేరాయి. ఇప్పటి వరకు వర్షాధారంగా చెరువు నిండేది. చెరువుకు సాగర్ జలాలు రప్పించాలంటే కాలువ సదుపాయం లేకుండా పోయింది. సర్పంచి పూనాటి విక్రం, నీటిసంఘం అధ్యక్షులు కోట శివయ్య ఆర్థిక సహకారంతో మోదేపల్లి మేజరు కాలువ పరిధిలో ఆరు కి.మీ. మేర కాలువలో పెరిగిన చిల్లచెట్లను తొలగించారు. వేణుగోపాలపురం మీదుగా కాలువను పార్వతీపురం చెరువుకు మళ్లించారు. వారం రోజుల పాటు కష్టపడిన అనంతరం శనివారం సాగర్ జలాలు చెరువుకు చేరాయి. గ్రామస్తులు పెద్దఎత్తున చేరి గంగమ్మకు పూజ చేసి జలహారతి అందించారు. కార్యక్రమంలో మోహనరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వెంకట్రావు, బత్తుల సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్మీ పండుగ మహోత్సవంలో క్రిష్ణకిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశ్రీశ్రీ హాజరత్ మహబూబ్ సుబాని వారి గ్యారిమి పండుగ సందర్భంగా(దస్తగిరి స్వామి)వారి జెండా మహోత్సవంనకు షేక్ అహమద్ భాషా(అరగుండు భాషా) పిలుపు మేరకు మాయాబజార్‌లోని మహబూబ్ సాహెబ్ దర్గాకు తెలుగుదేశం పార్టీ నాయకులు “ ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వీరికి కమిటీ వారు గజమాలతో మేళతాళంతో ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక దువా నిర్వహించి తీర్థ, ప్రసాదంతో ఇచ్చి ఆశీర్వదించారు అనంతరం శాలువా వేసి ఘనంగా సన్మానించారు వీరితోపాటు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్‌లు, వార్డ్, బూత్ ఇంచార్జ్‌లు, పట్టణ నాయకులు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే వైద్య విద్యకు అధిక ప్రాధాన్యత



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో ఐదు కాలేజీల నిర్మాణం పూర్తి చేసి పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య పేద ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించడం జరిగిందని ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు శనివారం మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటక తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకుడు కటికల వెంకటరత్నం, కాకర్ల వెంకటేశ్వర్లు, వైయస్సార్ పార్టీ యువ నాయకుడు గంజి రవీంద్ర రెడ్డి, ఎలికా నారాయణ, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, చెన్న కిష్టయ్య, గోన జేమ్స్, గుడిపాటి పల్లి పంచాయతీ వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కలలను దోచే ప్రభుత్వం: దద్దాల



పామూరు, మేజర్‌న్యూస్: పేదల కలలను దోచే ప్రభుత్వం ఇలావుంటే ప్రజల హక్కు అమ్మకానికి పెట్టబడింది అని వైఎస్ఆర్సిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.వైఎస్సార్‌సీపీ శనివారం మండలంలోని వగ్గంపల్లి, చెంచిరెడ్డిపల్లి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి దద్దాల నారాయణ హాజరై ప్రజలతో కలిసి సంతకాలు చేసారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిర్మించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించబోతుందన్నారు. ఇది ప్రజల విశ్వాసానికి మోసమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి ఈ ఉద్యమంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్ఆర్సిపి పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, రెక్కల అనిత, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలిక అచ్చయ్య, గంగిరెడ్డి వెంకట రెడ్డి, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, పిల్లి బాల నాగిరెడ్డి, దేవిరెడ్డి బాలసుబ్బారెడ్డి, బడే, కోడూరి రామసుబ్బారెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు. శనివారం పెరవలి గ్రామంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్ళను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని స్వచ్ఛఆంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సహకారం అవుతుందన్నారు. నెలలో ప్రతి మూడవ శనివారం క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై చెత్తను నిర్మూలించే కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. పచ్చని చెట్లు ప్రకృతికి మెట్లని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు.చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు.ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా వస్త్రంతో తయారుచేసిన సంచులను వాడాలన్నారు.ముందుగా అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో సిడిపిఓ లక్ష్మీదేవి చేతుల మీదగా మామిడి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అమృతవాణి, అంగన్వాడి కార్యకర్తలు మరియమ్మ,మాణిక్యం,లక్ష్మి,పద్మ తల్లులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర–శుద్ధమైన గాలి అంశంలో భాగంగా పెద్దదోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయం నుండి స్థానిక నటరాజ్ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక .ప్రభుత్వ ఉద్యోగులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల మూడో శనివారం జరిగే ఈ శుభ్రతా కార్యక్రమం, సైకిల్ ర్యాలీ స్థానిక నటరాజ్ సెంటర్ వరకు కొనసాగింది. సైకిల్ ర్యాలీ ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, స్వచ్ఛమైన ప్రాణవాయువుతో ఆరోగ్యంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ఎంఈఓ. బి.మస్తాన్ నాయక్, డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, రావికింది నరసింహారావు, ఎలకపాటి చెంతయ్య, కటికల దానం, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఐదు గంటల వరకు నిర్వహించబడింది. కాంప్లెక్స్ చైర్మన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యాంప్రసన్నతాంజలి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమ పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్ పెద్ద దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ హాజరయ్యారు. ఈ కాంప్లెక్స్ సమావే శంలో దీర్ఘకాలికంగా పాఠశాలకు హాజరుకాని విద్యార్థులకు పాఠశాలలోకి తీసుకురావడానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు. ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 ఫలితాలను ఫార్మేటివ్ అసెస్మెంట్ వన్ ఫలితాలతో పోల్చి విద్యార్థులను ఏబిసిడి గ్రేడులుగా విభజించాలని నిర్ణయిం చా రు. రాబోయే నెలలో పాఠాలు విద్యార్థులకు బోధించే అంశాలలో మెలకువలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్సీఈఆర్టీ నిపుణులు సూచించారు.



## పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించాలి

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించాలని మోపర్రు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.శనివారం గోవాడ 2 వ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పిల్లలకు వైద్య సిబ్బంది చే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతినెల పిల్లల బరువులను ఎత్తులను పరిశీలిస్తూ వయసు తగ్గ బరువు ఉన్నారా లేదా అని పరిశీలించి తక్కువ బరువు ఉన్న పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలన్నారు.పిల్లల ఆరోగ్యం పట్ల అంగన్వాడీ కార్యకర్తలు శ్రద్ధ కనబరిచి పౌష్టికాహారం తీసుకునే లా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలను సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత,ఎం ఎల్ హెచ్ పి అక్షర,అంగన్వాడి కార్యకర్త రత్నకుమారి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కెఎస్ఎస్ సభ్యులు కృషి చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో టిడిపి బలోపేతానికి కృషిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కుటుంబ సాధికార సభ్యులు ఇంటింటికి తీసుకువెళ్లి టిడిపి బలోపేతానికి కృషిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,పలువురు నాయకులు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ అధ్వర్యంలో మండలంలోని చింతపూడు, కంభంపాడు పంచాయతీలలో కెఎస్-ఎస్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15నెలల కాలంలో రాష్ట్రప్రజలకు సూపర్ సిక్స్ పథకాలైన తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, మెగా డియస్సీ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, ఉచిత ఇసుక విధానం తదితర పథకాలను అన్నివర్గాల ప్రజలకు అమలుచేసి ప్రజాసంక్షేమానికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని కెఎస్ఎస్ సభ్యులు తమ పరిధిలో 60మంది ఓటర్లకు తెలియజేసి టిడిపికి గ్రామాలను కంచుకోటలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, పోకల మాల్యాద్రి, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బత్తుల వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, ముప్పాళ్ల వసంతరాజు(సర్పంచ్), సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రేనాటివెంకటేశ్వర్లు, కె.మహబూబ్ బాషా, పఠాన్ ఖాజా, పసుపులేటి గురుకృష్ణ, షేక్ రజ్జాబ్, యన్. ఎరుకలయ్య, డి.నాగరాజు, వి.వెంకటనారాయణ, రుసుంషాన్, సుబ్బారెడ్డి, కె.యేసు, హస్తి వీరాంజనేయులు, లక్ష్మయ్య, ఆదినారాయణ, రవి, నాగభూషణం, పలువురు స్థానిక నాయకులు, అభిమానులు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో చెకుముకి టెస్ట్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాలలో శనివారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు షేక్ నయీమ్, షేక్ ఫర్వీన్ అధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోడప్రసాద్ ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు పాల్గొను విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి మండలస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ నందు పాఠశాలకు చెందిన నలభై మంది విద్యార్థులు పాల్గొన్నట్లు సిబ్బంది తెలిపారు.

## బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలో దీపావళి పండుగ సందర్భంగా మండల పరిధిలో బాణాసంచా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు దోర్నాల ఎస్ఐ మహేష్ తెలిపారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు నిర్వహించడం లేదా అక్రమంగా బాణాసంచా నిల్వ చేయడం చట్టపరంగా నేరమని ఆయన హెచ్చరించారు. అనుమతులు పొందకుండా వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు. అలాగే బాణాసంచా నిల్వ కేంద్రాలు, విక్రయాలు నివాసాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని అగ్ని ప్రమాదాలు జరిగితే చేపట్టాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని దుకాణదారులు తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ వి.మహేష్ సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పామూరు అభివృద్ధి ముఖచిత్రం యారవ రమా శ్రీనివాస్

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు అభివృద్ధి ముఖచిత్రం కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అంటూ శనివారం సాయంత్రం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాల్లో తేలిపోయారు. శనివారం సాయంత్రం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ జన్మదినాన్ని టిడిపి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు. పార్టీ కార్యకర్తలు హాజరై చైర్మన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకుడి సాదాసీదా జీవనశైలి, సేవాస్ఫూర్తి, పామూరు అభివృద్ధి పట్ల చూపుతున్న కట్టుబాటు అందరినీ ఆకట్టుకుంటోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, మద్దిశెట్టి రమాదేవి, దయండే శివశంకర్, దేవరపు మాల్యాద్రి చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగుల స్కూల్లో కృష్ణ పుట్టినరోజు వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో కృష్ణ పుట్టినరోజు కేక్ కట్ చేసి మానసిక వికలాంగుల పిల్లలందరికీ మువ్వా తారక కృష్ణ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మువ్వ తారక కృష్ణను కొనియాడారు.

## వైసిపి టియుసి సమావేశంలో మితికేల గురవయ్య



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శనివారం తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు పూనూరిగౌతంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని డిజిపేట పంచాయతీకి చెందిన ప్రకాశంజిల్లా వైసిపి టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యాలయంలోని దివంగత వైయస్ఆర్ విగ్రహానికి నివాళు లర్పించి అనంతరం వైసిపి టియుసి సమీక్ష సమావేశంలో మితికేల గురవయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా గురవయ్య మాట్లాడుతూ ప్రకాశంజిల్లాలో వైసిపి ట్రేడ్ యూనియన్ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు అదేవిధంగా అధినేత జగన్మోహనరెడ్డి అధిష్ఠానం పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వైసిపి ట్రేడ్ యూనియన్ కార్మిక వర్గాలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ప్రకాశంజిల్లాలో వైసీపీ టియుసిని మరింత అభివృద్ధి చేయడానికి కృషిచేస్తామని అన్నారు. అనంతరం వైసిపి టియుసి రాష్ట్రఅధ్యక్షుడు గౌతంరెడ్డిని వైసీపీ జిల్లాటియుసి అధ్యక్షుడు మితికేలగురవయ్య అధ్వర్యంలో జిల్లానాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైసిపి టియుసి జిల్లాఅధ్యక్షుడు మితికేల గురవయ్య,ఉపాధ్యక్షుడు కె.కోటి యాదవ్, జిల్లా నాయకులు ఇసుకల సుబ్బారెడ్డి, అలికేపల్లి కోటేశ్వరరావు,కుట్టుబోయిన సురేష్ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: మున్సిపల్ ఛైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించేదుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కార్యాలయం నుండి రైతు బజారు వరకు 'క్లీన్ ఎయిర్' అంశంపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలి అందుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం, పెంచడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ వాయు కాలుష్య నిర్మూల నలో సైకిల్ వాడకం కీలకమని, వ్యక్తిగతంగా సైకిల్ వాడకాన్ని అలవాటు చేసుకుంటే వాహ నాల వలన ఉత్పత్తి అయ్యే కాలుష్యాన్ని గణనీ యంగా తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యరవ రమా శ్రీనువాసులు, టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, క్లస్టర్ ఇంచార్జులు బుల్ల బాలబాబు, షేక్ రహీమాన్,షేక్ జాంషీర్ అహ్మద్, షేక్ షరీఫ్,తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి,బీసి సెల్ అధ్యక్షులు పెన్న వెంకటేశ్వర్లు, మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మధు బాబు,వార్డు ఇంచార్జులు, తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి: సిఐ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్య నివారణకు కృషి చేయాలని దరిశి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. 'స్వచ్ఛమైన గాలి' నినాదాన్ని పాటిస్తూ సీఐ శ్రీనివాసరావు, సిబ్బంది దర్శి పట్టణంలోని వారి వారి నివాసాల నుండి బైక్‌ల పైన గాని, స్టేషన్ వాహనంలో గానీ రాకుండా కాలి నడకన నడుచుకుంటూ వారి వారి వీధుల కొరకు స్టేషన్‌కు చేరుకున్నారు. దీనిలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను, ఫర్నిచర్‌ను, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కట్టుబడి ఉంటామని సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు.



## అంగన్వాడీ కేంద్రంలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిమూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అంగన్వాడీ టీచర్, యాక్టివ్ సూపరవైజర్ సరళ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంచేసి అనంతరం గ్రామస్థులకు శుభ్రత పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం నిర్వాహకురాలు సరళ, సహాయకురాలు అంకమ్మ గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటి మొక్కల పెంపకం వలన ఉపయోగాలు వివరించారు.



## కాలుష్య నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీలో కాలుష్య నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. దర్శి నగర మునిసిపాలిటి పరిధిలోని శివరాజ్ నగర్ వద్ద గల ఏ.పి. మోడల్ స్కూల్ నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి అనంతరం కాలుష్య నివారణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యులు కావాలని కోరుతూ మోటారు సైకిల్ బదులు సైకిల్ ను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ మహేష్ , తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్ఐ మురళి, మెప్మా ఆఫీసర్ రవికుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హసీనా భాను, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గోపిశెట్టి అనూష, ఇత్తడి దినకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛాంధ్రప్రదేశ్



బాపట్ల మేజర్ న్యూస్ పరిశుభ్రత వైపు ఒక అడుగు నినాదంతో స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలని, ప్రజారోగ్యం, పర్యావరణ స్థిరత్వం దిశగా ప్రతి అడుగును కృత నిశ్చయంతో వేయాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఇంచార్జ్ డా. ఎస్. ఆర్. కోటేశ్వరరావు అన్నారు.ప్రతి నెల మూడవ శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ సామాజిక ఉద్యమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛాంధ్ర దినోత్సవంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య అంతమే ప్రజా ఆరోగ్యానికి రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణతో కదిలితే ప్లాస్టిక్ భూతాన్ని భూతలం నుండి పారద్రోలవచ్చని, తాము ప్లాస్టిక్ భూతాన్ని నిరోధించడమే కాక దానివలన సంభవించే భయంకరమైన పరిణామాల గురించి వివరిస్తూ సామాన్య జనంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మానవుల ద్వారా ఏర్పడే ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన విలువైన పశుసంపద బలి కావడం దారుణం అన్నారు. దీని వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని యువత అప్రమత్తంగా ఉండి స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజ్ కుమార్‌కి ఎమ్మెల్యే ముత్తుముల ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గడికోట గ్రామ మాజీ సర్పంచ్, సంజీవరాయునిపేట సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య కుమారుడు రాజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. వారి మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి భౌతికకాయాన్ని శనివారం ఉదయం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మండల టీడీపీ నాయకులు నంది శ్రీను, మండల నాయకులు, స్థానిక నాయకులు నివాళులర్పించారు.



## వ్యర్థాలను తొలగింపజేసిన సర్పంచ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం గ్రామంలో సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి తొలగింప చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను తొలగించారు. గ్రామంలోని సైడ్ కాలువలు లో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగింప చేసి ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిద్దాం - గాలి కాలుష్యాన్ని నివారిద్దాం




కనిగిరి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ సేవలను ప్రోత్సహిస్తూ గాలి కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా 'ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిద్దాం – గాలి కాలుష్యాన్ని నివారిద్దాం' అనే నినాదంతో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో శనివారం కనిగిరి డిపో నందు క్లీన్ ఎయిర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కనిగిరి డిపో నుండి పామూరు బస్టాండ్ వరకు బస్సుతో 'ఆర్టీసీ బస్సులో ప్రయాణిద్దాం గాలి కాలుష్యాన్ని నివారిద్దాం' 'శుభ్రమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం' 'ఆర్టీసీ బస్సు పర్యావరణానికి మిత్రుడు' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన వ్యక్తిగత వాహనం బదులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగిస్తే గాలి కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని అన్నారు. ఆర్టీసీ బస్సులు ప్రజల ప్రయాణానికి అత్యంత భద్రతా యుతమైన, పర్యావరణ హితమైన మార్గంమని మనందరం కలిసి స్వచ్ఛ గాలి కోసం ముందడుగు వేయాలని కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛ గాలి, ఆరోగ్యకర వాతావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఏపి ఎస్ఆర్‌టిసి, ప్రజా రవాణా శాఖ లక్ష్యమని తెలిపారు.గ్యారేజ్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటేరీ సెక్రటర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, డిపో సిబ్బంది, డ్రైవర్లు కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## భవిష్యత్తులో సౌరశక్తి భరోసా

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సౌర శక్తిని వాడి భవిష్యత్తు వారికికి భరోసా ఇద్దామని కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రభి స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్లపాలెం ఉన్నత పాఠశాల నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటండి భవిష్యత్ తరాలకు భరోసానిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి సునీత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయ శ్రీ, ఉపాధ్యాయులు ఇన కొల్లు పోలీసు రావు. సుబ్బారెడ్డి,పంచాయతీ సిబ్బంది, ఐసిడిఎస్ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిరమిడ్ ధ్యానంతో ఏకాగ్రత, ప్రశాంతత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత ,ఏకాగ్రత మెరుగు అవుతుందని వరంగల్ సీనియర్ పిరమిడ్ ధ్యాన మాస్టర్ ఎండి అబ్దుల్ రహీం అన్నారు కర్లపాలెం పంచాయతీ గణపవరం రోడ్డులోని గురువాణి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో అమావాస్య ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ పిరమిడ్ ధ్యానంతో నిరంతర ఆలోచనల ప్రవాహాన్ని తగ్గించి మనస్సును కుదుటపరుస్తుందన్నారు. ధ్యానపరులకు అన్నప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖరరావు,లీలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీతో పేద మధ్య తరగతి ప్రజలకు మేలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గించడం వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిందని ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, ఈఈ ఉమా కాంత్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కనిగిరి డివిజన్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో ఎలక్ట్రికల్ వస్తువులు ,నిత్యావసరాలు, ఔషధా లు, ఉత్పత్తి వస్త్రాలు, గృహోపకరణాలు అనేక రకాల వస్తువులపై ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు బుల్ల బాల బాబు,షేక్ రహీమాన్, షేక్ జాంషీర్ అహ్మద్, షేక్ షరీఫ్, తెలుగు యువత అధ్యక్షు లు అచ్చాల రవి, బీసి సెల్ అధ్యక్షులు పెన్న వెం కటేశ్వర్లు, మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మధు బాబు, వార్డు ఇం చార్జులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, కూటమి శ్రేణులు, యువత పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజగవర్గ గౌరవ శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు పలు వార్డ్ అభివృద్ధి కొరకు చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డ్ కారంచేడు గేట్ పెట్రోల్ బంక్ వద్ద డ్రైన్ కు 15 శాతం ఫైనాన్స్ కింద 35 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా 7 వ వార్డులో 17 లక్షల రూపాయల డ్రైన్ పనులకు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశి వరావు శంకుస్థాపన చేశారు. 31 వ వార్డ్ కౌన్సిలర్ సల్లూరి సత్యనందం, 7 వార్డు నాయకులు కాగితపు మంగపతి , మున్సిపల్ డిఈ రఘురామ్, రవి కుమార్, సచివాలయం సెక్రెటరీస్, కంట్రాక్టర్, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థుల ప్రగతిని నమోదు చేసి దాని ప్రకారంగా బోధన చేయాలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయ శ్రీ అన్నారు. కర్లపాలెం మండలం చింతయపాలెంలో పాఠశాలల క్లస్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు హాజరు శాతము పెంచడానికి కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో ఆ క్లస్టర్ చైర్మన్ వేణుమాధవ్, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు వైవి నారాయణ, ఇన కొల్లు పోలీసు రావు,రామారావు, బి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, వెంకట్రావు, భాషా, ఓ శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనిగిరి మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డిని శనివారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ కార్మికులను పనిలో కొనసాగించాలని, పనిలో ఆపిన పారిశుద్ధ్య కార్మికులు బాబును పనిలో కొనసాగించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు బుట్టలు ఇవ్వాలని, ఎంఎంఆర్ బదిలీ కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని కోరారు. చనిపోయిన వారి స్థానంలో వారి వారసులకు పని కల్పించి ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు సిహెచ్ ప్రసాద్, సిహెచ్ లక్ష్మయ్య, డి.ఏసు, వై.ఏలేషియా, జి.ప్రభాకర్, జి.ఓబయ్య, సిఐటియు నాయకులు పి.సరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేర్నమిట్ట చెరువులో మృతదేహం లభ్యం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట శివారులోని మంచినీటి చెరువులో శనివారం సాయంత్రం 50, 55 సంవత్సరాల వయసు గల పురుషుని మృతదేహం లభ్యమయింది. మృతునికి ఎడమ తొంటి కింది భాగంలో, కుడి మోకాలు దిగువభాగంలో గతంలో గాయాలు తగిలి ఆపరేషన్ చేసిన ఆనవాళ్లు ఉన్నాయని తాలూకా పోలీసు వారు కనుగొన్నారు. మృతుడు ఆచూకీ తెలిసినవారు. 9121102127, 9121102129 ఫోన్ నంబర్లకుకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పోలీసు వారు ఒక ప్రకటన ద్వారా కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి అదేశముల మేరకు శనివారం చీమకుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో 107-సంతనూతలపాడు, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి, యస్.యన్.పాడు, మద్దిపాడు మరియు నాగులుప్పలపాడు మండల తహాశీల్దార్లు మరియు వివిధ పార్టీల రాజకీయ ప్రతి నిధులతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.ఆర్.ఆర్.సి, ఒంగోలు, శ్రీమతి కె.మాధురి సమావేశంను నిర్వహించారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఆధార్ సీడింగ్ పెండింగ్ మరియు నూతన ఓటర్ల నమోదు, తొలగింపులు మరియు సవరణల గురించి, ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక బూత్ లెవెల్ ఏజెంట్‌ను నియమించమని, ప్రస్తుతం 2002 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు మరియు 2025 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లోని పేర్లు లను ప్రతి బూత్ లెవెల్ అధికారులు వెరిఫై చేసి వారిని బి ఎల్ ఓ.,యాప్‌లో మాప్పింగ్ చేస్తున్నారని, మరియు ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలని, సూచనలు సలహాలు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి తహాశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహసీల్దార్ యస్.యల్.నారాయణరెడ్డి, మద్దిపాడు మండలము నుండి అజయ్, డిప్యూటీ తహసీల్దారు, నాగులుప్పలపాడు మండల తహసీల్దారు కె.ప్రవీణ్ కుమార్,



ఎలక్షన్ ఉప తహసీల్దారు పి.అరుణ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అనుష, మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి ప్రతినిధి గొల్లపూడి సుబ్బారావు, జెఎస్‌పి ప్రతినిధి తాతినేని రాము, ముద్రగడ ఫణింద్ర, సిపిఐ(యం) ప్రతినిధి పి.ఆంజనేయులు, ఇంచార్జి ప్రతినిధి టి. సుబ్బారావు, మూడు మండలల ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వేములపాడులో కోటి సంతకాల సేకరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గాయంవారిపల్లి, వేములపాడు, మహమ్మదపురం, లింగుంట్ల గ్రామపంచాయతీలలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కళాశాల, వైద్యశాలలను కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రైవేటీకరణ చేస్తామనటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడూ నిరుపేద, పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధికి పనిచేయాలని కానీ వారి అభివృద్ధి కుంటుపడే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నియోజకవర్గ పంచాయతీ వింగ్ అధ్యక్షుడు, హనుమంతాపురం సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కొడమల బెంజి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేసపోగు గురుప్రసాదు,



నియోజవర్గ బూత్ కమిటీ డాక్టర్ కాస్త్రాల బాలాజీ గారు, ఎంపిటిసి నారాయణ స్వామి. రుద్రపాటి సోబారాజు గుంటక రమణారెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, గాయం ఈశ్వరమ్మ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్యాకి నారాయణ, నాలి కొండలు, బొమ్మనపోయిన కొండయ్య, వై.యోగి బాబు, వేసపోగు సుందరం, డ్రైవర్ రాముడు, కోల మత్తయ్య, కొదమలు మోజస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు ఏపీటిఎఫ్ నాయకులు శుభాకాంక్షలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పాళ్ళపాడు గ్రామంలో జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో శుక్రవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డిఎస్‌సి ద్వారా ఎంపికై హనుమంతునిపాడు మండలంలో చేరిన నూతన ఉపాధ్యాయులకు ఎ.పి.టీ.ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) హనుమంతునిపాడు మండల నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యతతో సేవ చేయాలని ఆకాంక్షించారు. నూతన ఉపాధ్యాయులు విద్యార్థులలో సృజనాత్మకత, విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ సేవలతో సమాజ అభివృద్ధికి దోహదం చేయాలని నాయకులు తెలిపారు. మండలంలోని మహమ్మదాపురం, గొల్లపల్లి, వాలిచెర్ల, నందనవనం, సీతారామపురం, ముప్పాళ్ళపాడు హైస్కూల్స్ నందు నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు కెవి సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, కనిగిరి జోన్ ఎపి టియప్ నాయకులు పీ.మాలకొండయ్య, కె.రామ్మోహన్, యం.రామారావు, యన్.రమేష్ బాబు, ఏ.హజరత్ రెడ్డి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా దీపావళి టపాసులను అమ్మకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.మహేంద్ర పేర్కొన్నారు. శనివారం అయిన గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ టపాసులు కాల్చేటప్పుడు పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ముందు జాగ్రత్త కోసం గ్రామాల ప్రజలతో పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## హైస్కూల్ విద్యార్థుల సచివాలయ సందర్శన




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాలలో వృత్తి విద్య కోర్సులో (ఐటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) భాగముగా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9.10.వ. తరగతి విద్యార్థులు శనివారం అయిన ముక్కల సచివాలయాన్ని సందర్శించారు. పారిశ్రామిక కేంద్రాల పరిశీలనలో భాగముగా సందర్శించిన విద్యార్థులు సచివాలయంలోని విభాగాలు, ఆధార్ గురించి, అన్ని వివరాలు గురించి, ఉద్యోగులు సిబ్బంది, విధి నిర్వహణ తెలుసుకున్నారు. పుస్తకాలలో ఉన్న విషయాలు చదవటంతో పాటు కళ్ళారా చూసి తెలుసుకోవడం వలన విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, యస్.అనసూయ దేవి, నాగమూర్తి, విజయ మాణిక్యం, రహమత్, ప్రిజమ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఐటి ఉపాధ్యాయులు సయ్యద్ నాయబ్ రసూల్, టి.నరేష్, అగ్రికల్చర్, కార్తీక్ ఎలక్ట్రానిక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి "చెకుముకి సైన్స్ సంబరాలు- 2026" కార్యక్రమం శనివారం పాఠశాలస్థాయి టాలెంట్ టెస్ట్‌తో ప్రారంభమయ్యాయి. చీమకుర్తిలోని గవర్నమెంట్ హై స్కూల్ నందు పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసిన జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక గత 30 సంవత్సరాల పైగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజ లను చైతన్యవంతం చేస్తూ మూఢనమ్మకాలపై ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జె వి వి చీమకుర్తి మండల శాఖ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చలువాది రమేష్, ట్రెజరర్ బి ఆంజనేయులు, అంబటి వీరారెడ్డి, హెడ్మాస్టర్ షణ్ముఖ కుమార్, కే వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు హైస్కూల్స్‌లోని 8, 9,10 వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. నవంబర్ 1న మండల స్థాయి, నవంబర్ 23న జిల్లాస్థాయి, డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయని తెలిపారు

## నేడు విద్యుత్‌కు అంతరాయం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆర్‌డిఎస్ఎస్ పనుల కారణంగా త్రిపురాంతకం, సోమేపల్లి విద్యుత్ కేంద్రాల పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించవలసినదిగా కోరుతూ సమాచారం తెలియచేశారు.

## ప్రభుత్వ సంక్షేమ బాలికల హాస్టల్‌లో సమస్యలను పరిష్కరించాలి

### వసతి గృహాన్ని సందర్శించిన సిపిఎం బృందం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బాలికల సమీకృత వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కంకణాల రమాదేవి, మండల కార్యదర్శి ఎస్. స్వామి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హాస్టల్‌ను సందర్శించిన తమకు విద్యార్థులు అనేక సమస్యలు చెప్పారని తెలిపారు. ఈ హాస్టల్లో జాయిన్ అయ్యేందుకు 150 మంది బాలికలు అప్లికేషన్ తీసుకోగా 65 మంది మాత్రమే జాయిన్ అయ్యారనీ, వారిలో కూడా కొందరు మానుకొని ప్రస్తుతం 51 మంది మాత్రమే అక్కడ ఉంటున్నారని తెలిపారు. దీనికి ప్రధాన కారణం హాస్టల్లో కనీస వసతులు లేకపోవడమేనని వారు తెలిపారు. హాస్టల్ చుట్టూరు ఉండాల్సిన ప్రహరీ గోడ లేకపోవడం, వర్షాలకు చుట్టూరు నీరుచేరి పాములు పురుగులు ఆ ప్రాంతంలో సంచరిస్తుండటం ప్రధాన కారణంగా ఉంది. మంచినీళ్ల బబుల్స్ రానప్పుడు పిల్లలు బోరు నీళ్ళే ఆడ పిల్లల ఆరోగ్యం రీత్యా ప్రతి నెల మెడికల్ చెకప్‌లు చేపించాలి, సరిపడినన్ని శానిటరీ ప్యాడ్స్ ఉచితంగా ఇవ్వాలి. పర్మినెంట్ ఏఎన్ఎం ను నియమించాలి అన్నారు. ప్రతి నెల కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలని కోరారు. వాష్ రూమ్స్ క్లీనింగ్ కూడా సరిగా లేదనీ జిల్లా ఉన్నతాధికారులు హాస్టల్లో పరిశీలించి ఉన్న సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర సైకిల్ ర్యాలీ

చీమకుర్తి, మేజరన్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో క్లీన్ ఎయిర్లో భాగంగా శనివారం చీమకుర్తి పురపాలక సంఘం నందు గవర్నమెంట్ హై స్కూల్ నందు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గంగవరం లేఔట్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ, పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కె.గంగాధర్‌రావు, జానీ భాష, మెప్మా సిఎంమ్, గవర్నమెంట్ హైస్కూల్ ప్రిన్సిపల్, శానిటరీ ఇన్స్పెక్టర్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.